క్లుప్తంగా

కల్వర్టు నిర్మాణానికి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే

మంచిర్యాలరూరల్(హాజీపూర్): మండలంలోని నర్సింగాపూర్‌లో రూ.36లక్షల పంచాయతీ రాజ్ శాఖ నిధులతో నిర్మించే కల్వర్టు నిర్మాణానికి ఎమ్మెల్యే దివాకర్‌రావు శనివారం భూమిపూజ చేసి ప్రనులు ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ మంజుల, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్, జెడ్పీ కో ఆప్షన్ నహీంపాషా, నాయకులు పాల్గొన్నారు.

లక్సెట్టిపేట: మండలంలోని సూరారంలో నూతనంగా మంజూరైన కల్వర్టుకు శనివారం ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు భూమిపూజ చేశారు. పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు శంకరయ్య, గోళ్ల రవీందర్, బిల్ల అనిల్, సందెల వెంకటేష్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ బడిబాట



అక్షరాభ్యాసం చేయిస్తున్న రమాదేవి

భీమిని: మండలంలోని మామిడిగూడ అంగన్‌వాడీ సెంటర్‌లో శనివారం ఘనంగా బడిబాట కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులకు అక్షరాభ్యాసం, గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. చిన్న పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపాలని తల్లిదండ్రులకు సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రమాదేవి, అంగన్‌వాడీ టీచర్, ఆయా తదితరులు పాల్గొన్నారు.

గంపలపల్లిలో వెల్‌బేబీ షో

తాండూర్: మండలంలోని గంపలపల్లి గ్రామంలో శనివారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో వెల్‌బేబీ షో కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ సంక్షేమ సంబురాల్లో భాగంగా గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు వెల్ బేబీ షో చేపట్టారు. చిన్నారుల వయస్సుకు తగినట్లు ఎత్తు, బరువు కొలతలను తీసుకున్నారు. ఇందులో ఉత్తమంగా నిలిచిన చిన్నారులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ స్వరూపరాణి, అంగన్‌వాడీ టీచర్ అమృత, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

'డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇస్తానని హామీ'

లక్సెట్టిపేట: దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జర్నలిస్టులకు డబుల్ బెడ్‌రూంలను అందించేందుకు కృషి చేస్తానని ప్రభుత్వ విప్ బాల్క సుమన్ హామీ ఇచ్చినట్లు టీయూడబ్ల్యూజేహెచ్(143) జిల్లా కమిటీ కన్వీనర్ ఉమేష్, కో కన్వీనర్ చెట్ల రమేష్ తెలిపారు. మంచిర్యాలలో జరిగిన జర్నలిస్టుల సమావేశంలో ఆయన తెలిపినట్లు పేర్కొన్నారు. జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూంలు అందిస్తామని బీఆర్ఎస్ పార్టీ జర్నలిస్టులను ఎప్పుడూ మరిచిపోకుండా ఉంటుందని తెలిపారన్నారు. త్వరలో ప్రకటిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు

మంచిర్యాలటౌన్: సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర బోథ్ నియోజకవర్గం పిప్పిరిలో మొదలై శనివారంతో 1000కిలో మీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మంచిర్యాలలోని మాజీ ఎమ్మెల్సీ నివాసంలో కాంగ్రెస్ శ్రేణులు కేక్ కట్ చేసి, టపాసులు పేల్చి సంబురాలు చేసుకున్నారు. భట్టి విక్రమార్క పాదయాత్రలో భాగంగా దేవరకొండ నియోజకవర్గంలో నిర్వహించే సభకు తరలివెళ్తున్నట్లు తెలిపారు.

మండలాలకు చేరిన పాఠ్యపుస్తకాలు

దండేపల్లి: పాఠశాలల ప్రారంభానికి మరో రెండు రోజులు మాత్రమే సమయం ఉండటంతో, జిల్లా కేంద్రానికి వచ్చి ఉన్న పాఠ్యపుస్తకాలను శనివారం మండల కేంద్రాలకు పంపించారు. దండేపల్లి ఎమ్మార్సీ కార్యాలయానికి మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించిన పాఠ్య పుస్తకాలు వచ్చేశాయి. పాఠ్యపుస్తకాలను సీఆర్పీలు నర్సయ్య, రాజ్‌మహమ్మద్, మెసేంజర్ పోచన్న ఎమ్మార్సీ కార్యాలయంలో భద్రపరిచారు.

పసిపాపకు రక్తదానం



పాతమంచిర్యాల: జిల్లా కేంద్రంలోని ఓ పిల్లల ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బెల్లంపల్లి మండలం చిన్నబూద గ్రామానికి చెందిన జ్యోతి 4రోజుల క్రితం ఆడ శిశువుకు జన్మనిచ్చింది. శిశువుకు అత్యవసరంగా ప్లేట్లెట్స్ అవసరం ఉండడంతో రేగుంట రాకేష్ రెడ్‌క్రాస్ సొసైటీలో రక్తదానం చేశారు.

కూల్..కాటన్



- వేడి నుంచి ఉపశమనానికి దుస్తులపై మొగ్గు
- మార్కెట్‌లో అన్ని వర్గాల వారికి అందుబాటులో...
- పెరిగిన కొనుగోళ్లు

మంచిర్యాలటౌన్: జిల్లాలో సగటున 45డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతుండడంతో వేడి నుంచి కొంతైనా ఉపశమనం పొందడానికి వినియోగదారులు కాటన్ దుస్తుల వైపు మొగ్గు చూపుతున్నారు. కాటన్, ఖద్దర్ దుస్తులతో హాయిదాతనం కూడా వస్తుంది. మార్కెట్లో పిల్లలకు, పెద్దలకు నచ్చేలా వివిధ రకాల ఫ్యాషన్ కాటన్ డ్రెస్సులు అందుబాటులో ఉన్నాయి. ఇప్పటికే మార్కెట్లో అన్ని వర్గాల వారికి నచ్చేలా మీటర్ ధర రూ.100నుంచి రూ. వెయ్యి వరకు అందుబాటులో ఉన్నాయి. పురుషులకు సంబంధించిన కాటన్ టీ షర్టులు రూ.79నుంచి ఉండగా, షర్టులు, జీన్స్ ప్యాంటులు రూ.300 నుంచి ఆ పైన ధరల్లో అమ్ముతున్నారు. ఇక చీరల ధరలు మరీ తక్కువగా ఉన్నాయి. రూ.49నుంచి రూ.245వరకు చీరల అమ్మకాలు జరుపుతుండగా, కూల్ కాటన్ సారీ పుష్పసారీలు రూ.99 ఒక్కటి చొప్పున, కస్తూరి షిఫాన్ సారీ రూ.145, మార్బుల్ సారీ రూ.175కు అమ్మకాలు జరుపుతున్నారు. చున్నీ రూ.9కి, ప్రిన్సెస్ కుర్తీ, ప్లాజో ప్యాంట్ రూ.99, చిన్న పిల్లలకు సంబంధించిన టీషర్టులు రూ.99కే లభిస్తున్నాయి. పిల్లల షార్ట్స్ రూ.49కి రూ.59, రూ.69కి లభిస్తున్నాయి.

సండే స్పెషల్

ఆసక్తి చూపుతున్న యువత

వేసవిలో వేడి నుంచి ఉపశమనానికి కాటన్ వస్త్రాలు రక్షణ ఇస్తాయి. పెద్దలు మాత్రమే వేసుకునే కాటన్ వస్త్రాలు.. రానురాను అన్ని వర్గాల ప్రజలకు చేరువయ్యాయి. కాటన్ వస్త్రాలంటే గతంలో పెద్దలకే అన్న భావన ఉండేది. ఇది వరకు మహిళలకు కాటన్ చీరలు, పురుషులకు కాటన్ చొక్కాలు మాత్రమే అందుబాటులో ఉండేవి. యువతరం వీటిని ధరించేందుకు ఇష్టపడేవారు కాదు. వయస్సు పెరిగినట్లు కనిపిస్తారని, మధ్య వయస్సు వారు కాటన్ దుస్తులకు దూరంగా ఉండేవారు. కానీ ఇప్పుడు యువ డిజైనర్ల నైపుణ్యంతో కాటన్‌లోనూ ఫ్యాషన్ దుస్తులు రావడంతో యువత ఎక్కువగా వీటిని ధరించేందుకు ఆసక్తి చూపతున్నారు. పార్టీవేర్ గానూ కాటన్ దుస్తులు కుర్రకారును



అందుబాటులో ఉన్న కాటన్ చీరలు

ఆకట్టుకుంటున్నాయి. సాధారణ రోజుల్లోనే కాకుండా వివాహ వేడుకల్లో సైతం ధరించేలా మార్కెట్లో పలురకాల కాటన్ దుస్తులు అందుబాటులో ఉంటున్నాయి. జీన్స్‌పై డిజైనర్ కుర్తా మంచి లుక్ ఇచ్చేలా ఉంటుంది. వేసవి కాలం కావడంతో ప్రజలు ఎక్కువగా కాటన్ దుస్తులను కొనుగోలు చేయాలని అన్ని షాపుల్లో ఆఫర్లు పెట్టారు. దీంతో ఈ ఏడాది పెరిగిన వేడికి తోడు, ఆఫర్లతో ప్రజలు పెద్ద సంఖ్యలో కాటన్ దుస్తులను కొనుగోలు చేసేందుకు ఆసక్తిని చూపిస్తున్నారు.

కేసుల పరిష్కారానికి 'లోక్ అదాలత్'



బెల్లంపల్లిరూరల్: మాట్లాడుతున్న జడ్జి ముఖేష్



లక్సెట్టిపేట: మాట్లాడుతున్న జడ్జి అసదుల్లా షరీఫ్



చెన్నూర్: కక్షిదారులను విచారిస్తున్న జడ్జి సంపత్

- కోర్టుల చుట్టూ తిరిగి డబ్బు, సమయం వృథా చేసుకోవద్దు
- లోక్ అదాలత్‌లో పలు సమస్యలు పరిష్కారం

చెన్నూర్: రాజీ మార్గమే రాజ మార్గమని, సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవడం కోసమే జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు చెన్నూర్ సివిల్ జడ్జి సీహెచ్ సంపత్ అన్నారు. స్థానిక కోర్టులో శనివారం లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడారు. క్షణికావేశాల్లో తప్పులు జరుగుతాయని, చిన్న ఘర్షణలు పెద్దవి కాకుండా ఉండేందుకు రాజీమార్గాన్ని ఎంచుకోవాలని సూచించారు. లోక్ అదాలత్‌లో 429కేసులు పరిష్కారం అయ్యాయి. జరిమానా రూపంలో రూ.12.46లక్షలు వసూలు అయ్యాయి. ఇందులో డ్రంక్ అండ్ డ్రైవ్ 416కేసులకు రూ.6.76లక్షలు, బ్యాంక్ సంబంధించిన కేసులు 13 రూ.5.70లక్షలు వసూలు చేశారు. కార్యక్రమంలో ఏపీపీవో ప్రేమలత, న్యాయవాదులు రమేశ్‌చందర్ గిల్డా, రాంభావు, మల్లేశంగౌడ్, పోలీసు, బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

లక్సెట్టిపేట: రాజీమార్గమే రాజ మార్గమని జూనియర్ సివిల్ జడ్జి మహ్మద్ అసదుల్లా షరీఫ్ అన్నారు. మండల కేంద్రంలోని మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో శనివారం ఏర్పాటు చేసిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో మాట్లాడారు. కక్షిదారులు కోర్టుల చుట్టూ తిరిగి సమయాన్ని, డబ్బులు వృథా చేసుకోవద్దని, రాజీపడితే ఇద్దరికి న్యాయంగా ఉంటుందన్నారు. అనంతరం చట్టాలపై అవగాహన కల్పించి, పలు కేసులను పరిష్కరించారు. కార్యక్రమంలో బార్ అధ్యక్షుడు కారుకూరి సురేందర్, సీనియర్ న్యాయవాదులు భూమరెడ్డి, అక్కల శ్రీధర్, ఎజీపీ పద్మ, నళినికాంత్, ప్రదీప్, కొమిరెడ్డి సత్తన్న, రెడ్డిమల్ల ప్రకాశం, తాజొద్దీన్, సత్యగౌడ్ కోర్టు సూపరింటెండెంట్ ఇంతియాజ్ పాల్గొన్నారు.

బెల్లంపల్లిరూరల్: చిన్నచిన్న విషయాలకే గొడవలకు పాల్పడకుండా, రాజీమార్గం ఎంచుకోవడం వల్ల ఇరువర్గాల వారు రాజమార్గంలో ఉండవచ్చని బెల్లంపల్లి జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ముఖేష్ అన్నారు. జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా శనివారం మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో 645కేసులు పరిష్కారం అయినట్లు ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు కలిసి మెలిసి ఉండాలని సూచించారు. గొడవలకు పాల్పడి జీవితాలను అంధకారం చేసుకోవద్దన్నారు. సమావేశంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అజయ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మనోహర్, సీనియర్ న్యాయవాది గోపికిషన్ సింగ్, న్యాయవాదులు శ్రీనివాస్, సంగీత, సౌమ్య, రాజేష్ తదితరులు ఉన్నారు.

పనులు నాణ్యతతో చేపట్టాలి



పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే చిన్నయ్య

బెల్లంపల్లిరూరల్: డ్రెయినేజీ నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టాలని ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. బెల్లంపల్లి మున్సిపాలిటీలోని 20వ వార్డులో చేపడుతున్న డ్రెయినేజీ నిర్మాణ పనులను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా చిన్నయ్య మాట్లాడుతూ.. పనులను నాణ్యతతో చేపట్టి గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. అభివృద్ధి పనులు చేపట్టడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దని సూచించారు. కేసీఆర్ పాలనలోనే అనేక అభివృద్ధి పనులు జరుగుతూ, మున్సిపాలిటీలు అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు రమేష్, కృష్ణ, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమాచారం

12, 13న మారెమ్మ జాతర



నక్కలపల్లిలో కొలువైన మారెమ్మ తల్లి

కోటపల్లి: మండలంలోని నక్కలపల్లి గ్రామంలో కొలువైన ఆదివాసీల ఆరాధ్య దైవం మారెమ్మ జాతర నిర్వహణను ఈ నెల 12, 13తేదీల్లో నిర్వహించనున్నట్లు ఆదివాసీ కొలావార్ సేవా సంఘం కోటపల్లి మండల తుడుందెబ్బ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ అత్రం మధుకర్ తెలిపారు. శనివారం అమ్మవార్ల ప్రతిమలను ఊరేగింపుతో పల్లకిలో సంప్రదాయబద్ధంగా నదికి తీసుకెళ్లి స్నానం చేయించిన అనంతరం, గుడికి తీసుకొచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. సోమవారం బోనాల సమర్పణ, మంగళవారం రథసప్తమి, రథాల ఊరేగింపు ఉంటుందని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ఆలయ ప్రాంగణంలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు సర్పంచ్ తోట ప్రవంతి తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మల్లయ్య, లక్ష్మణ్, మహేశ్, లచ్చయ్య, మొండి పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కాసిపేట: స్థానిక తెలంగాణ మోడల్‌స్కూల్లో గంటల ప్రాతిపదికన (హెచ్‌బీటీ)లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ అందె నాగమల్లయ్య తెలిపారు. ఇంగ్లిష్, మాథ్స్, బాటనీ, కామర్స్, పీజీటీ బోధనకు సంబంధించిన సబ్జెక్టులలో పీజీతో పాటు బీఎడ్ ఉత్తీర్ణత కలిగి ఉండాలన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ నెల 10నుంచి 14వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని, 15న ఉదయం 10గంటలకు డెమో క్లాస్‌లు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

ధర్నా విజయవంతం చేయండి

పాతమంచిర్యాల: ధర్మసమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ మహారాజ్ ఆధ్వర్యంలో ఈ నెల 12న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని ధర్మసమాజ్ పార్టీ జిల్లా ప్రచార కమిటీ నాయకుడు నందిపాటి రాజు ఒక ప్రకటనలో అన్నారు. భారత రాజ్యాంగ గ్రంథాన్ని దేశంలోని ప్రతి పౌరుడికి ఉచితంగా అందించాలని కలెక్టరేట్‌లు, తహసీల్దార్ కార్యాలయాల్లో వినతిపత్రాలు సమర్పించినా, ప్రభుత్వం నుంచి స్పందన రాకపోవడంతో ప్రభుత్వ విధానానికి నిరసనగా ధర్నా నిర్వహిస్తున్నామన్నారు.

నేడు బీసీ యువజన సంఘం జిల్లా సమావేశం

పాతమంచిర్యాల: జిల్లా కేంద్రంలోని చార్వాక ఆస్పత్రి ఆవరణలోని బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో బీసీ యువజన సంఘం జిల్లా సమావేశం ఈ నెల 11న ఆదివారం ఉదయం 10గంటలకు నిర్వహించనున్నట్లు బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు రాంశెట్టి నరేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశంలో బీసీ యువజన సంఘం జిల్లా కమిటీ ఎన్నికలు, భవిష్యత్ కార్యాచరణ రూపకల్పన జరుగుతుందని, జిల్లాలోని బీసీ యువత పెద్ద ఎత్తున పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలన్నారు.

పవర్‌కట్ ప్రాంతాలు



వేమనపల్లి: మండలంలోని నీల్వాయి సబ్‌స్టేషన్‌లో ఉన్న మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఏఈ దీక్షిత్ తెలిపారు. నీల్వాయి, మామడ, కేతన్‌పల్లి, ముల్కలపేట, రాచర్ల, గొర్లపల్లి, కొత్తపల్లి, దస్నాపూర్, మంగెనపల్లి, రాజారాం, వేమనపల్లి, ఒడ్డుగూడం, సుంపుటం, జాజులపేట, ముక్కిడిగూడం, కళ్లెంపల్లి గ్రామాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని వినియోగదారులు సహకరించాలని కోరారు.

నస్పూర్: పట్టణ పరిధిలోని శ్రీరాంపూర్, నస్పూర్ ఏరియాల్లో సింగరేణి విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడింది. శనివారం సాయంత్రం వీచిన బలమైన గాలులకు మందమర్రి నుంచి శ్రీరాంపూర్ ఏరియాకు సరఫరా అయ్యే విద్యుత్ వైర్లు తెగిపడ్డాయి. దీంతో శ్రీరాంపూర్, నస్పూర్ ఏరియాల్లోని కార్మిక వాడలకు, శ్రీరాంపూర్ ఏరియాలోని గనులకు మధ్యాహ్నం సుమారు 3గంటల నుంచి రాత్రి 8గంటల 30నిమిషాల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అధికారులు పునరుద్ధరణ పనులు చేపట్టారు.

టీడీపీ ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శిగా రాజేశ్వర్

జన్నారం: టీడీపీ రాష్ట్ర ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శిగా జన్నారం గ్రామానికి చెందిన తాళ్లపెల్లి రాజేశ్వర్‌ను నియమిస్తూ రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్, ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు అశోక్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.

'లయన్' ఉదారి చంద్రమోహన్ సేవలు కొనసాగించాలి

మంచిర్యాలటౌన్: లయన్ సభ్యుడిగా లయన్ ఉదారి చంద్రమోహన్ జిల్లా స్థాయిలో అంకిత భావంతో అనేక సేవా కార్యక్రమాలు చేసారని, ఇంకా సేవలను కొనసాగించాలని లయన్ జిల్లా గవర్నర్ హన్మండ్ల రాజిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఉదారి చంద్రమోహన్‌కు ఈ సంవత్సరానికి గాను కోర్ టీమ్ జిల్లా యూత్ క్యాంప్స్, ఎక్స్చేంజ్ స్పోర్ట్స్ చైర్‌పర్సన్‌గా నియమిస్తున్నట్లు ఆయన తెలిపారు.

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



చెన్నూర్: సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దివ్యాంగులు

నస్పూర్/మంచిర్యాలటౌన్: ముఖ్యమంత్రి కేసీఆర్ మంచిర్యాల జిల్లా పర్యటన సందర్భంగా దివ్యాంగులకు రూ.1000 పింఛన్ పెంచడంతో దివ్యాంగులు కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తాలో శనివారం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కేసీఆర్ దివ్యాంగులకు పింఛన్ పెంచడంతో ఎంతో మందికి చేదోడువాదోడుగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో జిల్లా దివ్యాంగుల నాయకులు మహ్మద్ తాజుద్దీన్, బుర్ల మహేందర్, ముడుసు లక్ష్మణ్, పిట్టల రమేష్, ఆవుల రాజన్న, ప్రభాకర్, కనకయ్య, రాజశేఖర్, నసీర్, ప్రకాశ్, యాకుబ్ తదితరులు పాల్గొన్నారు. నస్పూర్‌లోని సీసీసీ టౌన్‌షిప్ వద్ద నస్పూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ తోట శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు అప్పారావు, కౌన్సిలర్ బండి పద్మ, బీఆర్ఎస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు రైతు రజిత నాయకులు కుమార్, మొగిళి, నర్సయ్య, పులి రాజేందర్, రౌతు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చెన్నూర్: దివ్యాంగులకు ముఖ్యమంత్రి కేసీఆర్ పెన్షన్ రూ.3116 ఉండగా మరో వెయ్యి పెంచుతూ, వచ్చే నెల నుంచి రూ.4116 చొప్పున ఇస్తామని శుక్రవారం మంచిర్యాలలో జరిగిన సభలో ప్రకటించడంపై శనివారం దివ్యాంగులు హర్షం వ్యక్తం చేశారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కేసీఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తాటికొండ సురేశ్, దివ్యాంగులు అడ్డూరి సమ్మయ్య, మాజీ సర్పంచ్ కృష్ణ, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



నస్పూర్‌లో...



మంచిర్యాలటౌన్: క్షీరాభిషేకం చేస్తున్న దివ్యాంగులు

బొగ్గుబాయి వార్తలు

మెరుగైన వైద్య సేవలందించాలి

మందమర్రిరూరల్: ఏరియాలోని కల్యాణిఖని-2 డిస్పెన్సరీని శనివారం ఏరియా జీఎం మోహన్ రెడ్డి సందర్శించారు. డిస్పెన్సరీలోని సౌకర్యాలను డాక్టర్ జనార్దన్‌ను అడిగి తెలుసుకున్నారు. డిస్పెన్సరీకి వచ్చిన సింగరేణి ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఆయన వెంట ఎస్వోటూ జీఎం రాజేశ్వరరెడ్డి, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, ఎన్విరాన్‌మెంట్ ఆఫీసర్ ప్రభాకర్, వైద్య సిబ్బంది ఉన్నారు.

ప్రజాగర్జనకు తరలిరావాలి

శ్రీరాంపూర్: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ఆదివారం చలో కొత్తగూడెం కార్యక్రమం చేపట్టామని, ఈ సందర్భంగా జరిగే ప్రజాగర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి కొట్టె కిషన్‌రావు తెలిపారు. ఆర్కే 7గని పై శనివారం నిర్వహించిన గేట్ మీటింగ్‌లో కార్మికులనుద్దేశించి మాట్లాడారు. కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో సాయంత్రం ఈ సభ జరుగుతుందన్నారు. మంచిర్యాల నుంచి ఉదయం 9గంటలకు ప్రత్యేక రైలు కొత్తగూడెంకు బయలుదేరుతుందని, కావున కార్మికవర్గం పెద్ద ఎత్తున ఈ సభకు హాజరై విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షుడు నెరవెట్ల మల్లేష్, ఫిట్ సెక్రెటరీ ఎం.సారయ్య, నాయకులు శ్రీనివాస్, అన్వర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కిషన్‌రావు

సభ విజయవంతంపై హర్షం

శ్రీరాంపూర్: నస్పూర్‌లో జరిగిన ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభ విజయవంతం కావడంపై గుర్తింపు సంఘం టీబీజీకేఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆ యూనియన్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు మంద మల్లారెడ్డి, డి కొండ అన్నయ్య, కేంద్ర చర్చల ప్రతినిధి ఏనుగు రవీందర్ రెడ్డి, జీఎం కమిటీ సభ్యులు వెంగళకుమార్ స్వామి, పెట్టం లక్ష్మణ్, నాయకులు కాశీరావు, మైపాల్ రెడ్డి, కానుగంటి చంద్రయ్య, తొంగల రమేష్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. సింగరేణి కార్మికులు పెద్ద ఎత్తున సభకు తరలి వచ్చినట్లు తెలిపారు. కంపెనీ సాధించిన రూ.700కోట్ల లాభాలను పంచుతామని పేర్కొనడం సంతోషదాయకమన్నారు.

చెన్నూర్‌లో సుపరిపాలన దినోత్సవం



చెన్నూర్: మున్సిపాలిటీలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం సుపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యాలయాన్ని ముస్తాబు చేశారు. పారిశుద్ధ్య వాహనాలను పూలతో అలంకరించారు. శని వారం సెలవు రోజు కావడంతో మున్సిపల్ కమిషనర్ సుపరిపాలన వేడుకలకు హాజరు కాలేదు. కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.